**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 67 | శనివారం, అక్టోబర్ 5, 2024 | ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## 4 కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ విభజన

వచ్చే ఎన్నికల నాటికి.. మహా నగరానికి నలుగురు మేయర్లు!

రాజధాని దశ, దిశ మార్చేలా నిర్ణయాలు

: : : మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 4 : గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను (జీహెచ్ఎంసీ) వచ్చే ఎన్నికల నాటికి నాలుగు కార్పొరేషన్లుగా విభజిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. వచ్చే గ్రేటర్ ఎన్నికల నాటికి హైదరాబాద్ మహా నగరంలో నలుగురు మేయర్లు ఉంటారని ఆయన తెలిపారు. అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసీసీ నోవాటెల్‌లో శుక్రవారం జరిగిన "అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్-2024"కు ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి.. రాష్ట్ర సుస్థిరాభివృద్ధి దిశగా ప్రగతిశీల

(మిగతా 2వ పేజీలో)

# గచ్చిబౌలిలోనే స్పోర్ట్స్ వర్సిటీ

## పీపీపీ విధానంలో ప్రత్యేక బోర్డుతో నిర్వహణ



- అన్ని స్టేడియాలు, మైదానాలు యూనివర్సిటీ పరిధిలోకే
- క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు
- జాతీయ, అంతర్జాతీయ విధానాల అధ్యయనంతో కొత్త విధానం
- ముసాయిదా విధానంపై చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు
- రేపు ఢిల్లీకి సీఎం.. 2రోజులు అక్కడే ఉగ్రవాద నియంత్రణపై కేంద్రం
- నిర్వహించే సదస్సుకు హాజరు అధిష్ఠానం పెద్దలనూ కలిసే చాన్స్

హైదరాబాద్, అక్టోబరు 4 : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలోనే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గచ్చిబౌలి స్టేడియం ప్రాంగణం 70 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, వివిధ క్రీడలకు సంబంధించి సదుపాయాలన్నీ ఇప్పటికే ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొన్ని మార్పులు చేస్తే సరిపోతుందని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో.. కొత్త స్పోర్ట్స్ పాలసీ ముసాయిదాపై చర్చించేందుకు అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా విశ్వవిద్యాలయాన్ని 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ'గా వ్యవహరించాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని చెప్పారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండేలా చూడాలని అన్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీ ఉండాలని సీఎం అన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలను దృష్టిలో పెట్టుకొని అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దే రీతిలో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న అన్ని స్టేడియాలు, క్రీడా మైదానాలను స్పోర్ట్స్ వర్సిటీ పరిధిలోకే తీసుకురావాలన్నారు. ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఓయూ యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్‌లను ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని చెప్పారు.

### అత్యుత్తమ విధానాలతో క్రీడా పాలసీ..

వివిధ క్రీడల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అధికారులు ఈ లక్ష్యానికి అనుగుణంగా అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలని ఆదేశించారు. క్రీడాకారుల రెగ్యులర్ చదువులకు ఆటంకం కలగకుండా ఉండాలన్నారు. మన ప్రాంత భౌగోళిక పరిస్థితులకు అనుగుణమైన క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను రప్పించి శిక్షణ అందజేయాలని

(మిగతా 2వ పేజీలో)



## మూసీ ప్రక్షాళనకు అందరూ మద్దతివ్వాలి: ఉత్తమ్



### కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం

- పని చేస్తే గుర్తింపు.. దానికి నేనే ఉదాహరణ
- మరో పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్సే
- రాజకీయాల్లోకి నన్ను తీసుకొచ్చింది డీఎస్సే
- ఎప్పటికీ ఆయనను గురువుగానే భావిస్తాను
- రేవంత్ ఆధ్వర్యంలో హామీలన్నీ నెరవేరుస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- నిజామాబాద్‌లో సన్మానం.. బహిరంగ సభ

## తిరుమల లడ్డూ కల్తీపై


# స్వతంత్ర సిట్



- ఐదుగురు సభ్యులతో ఏర్పాటు.. సుప్రీంకోర్టు నిర్ణయం
- సీబీఐ, రాష్ట్ర పోలీసు శాఖ నుంచి ఇద్దరేసి అధికారులు.. ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి మరొకరు
- పర్యవేక్షణ సీబీఐ డైరెక్టర్‌కు.. ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలు
- రాష్ట్ర సిట్ అధికారుల విశ్వసనీయతను మేం శంకించడం లేదు
- భక్తుల్లో విశ్వాస కల్పనకే స్వతంత్ర దర్యాప్తు: సుప్రీం కోర్టు
- ఎన్‌డీడీబీ ల్యాబ్ నివేదిక ఆధారంగానే సీఎం మాట్లాడారు
- పంది కొవ్వు ఉందని అందులోనే ఉంది: ప్రభుత్వ లాయర్
- అది శాకాహార కొవ్వు అన్న వైవీ తరఫు లాయర్
- కలుషిత ట్యాంకర్లను ఎలా అనుమతించారని ప్రశ్న
- గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం వచ్చాయన్న టీటీడీ

న్యూఢిల్లీ, అక్టోబరు 4 : తిరుమల లడ్డూ ప్రసాదంలో వినియోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) స్థానంలో ఐదుగురు సభ్యులతో కూడిన స్వతంత్ర సిట్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులతో పాటు భారత ఆహార భద్రత-ప్రమాణాల అథారిటీ (ఎఫ్ఎసఎసఏఐ)కి చెందిన సీనియర్ అధికారి సభ్యులుగా ఉంటారని, సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. తమ ఆదేశాలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ సభ్యుల విశ్వసనీయతను శంకిస్తున్నట్లుగా భావించరాదని స్పష్టంచేసింది. వారందరికీ మంచి ప్రతిష్ఠ ఉందని.. వారు దర్యాప్తును కొనసాగిస్తే అభ్యంతరం చెప్పాల్సింది ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పిన విషయాన్ని తన ఆదేశాల్లో ప్రస్తావించింది. అయితే అదే సమయంలో దర్యాప్తును పర్యవేక్షించేం దుకు సిట్ అధికారుల కంటే సీనియర్ అయిన ఒక కేంద్ర ప్రభుత్వ అధికారిని నియమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను సంతృప్తిపరిచేందుకు స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని నియమిస్తున్నామని.. ఈ దర్యాప్తు సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో

(మిగతా 2వ పేజీలో)



## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు

- తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర సిట్‌తో విచారణకు సుప్రీంకోర్టు ఆదేశం
- ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని సూచన
- సుప్రీంకోర్టు తీర్పుపై ఎక్స్ వేదికగా స్పందించిన చంద్రబాబు
- సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్న ముఖ్యమంత్రి

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణ జరిపించడం మంచిదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్

(మిగతా 2వ పేజీలో)

## 30 మందికి పైగా

# నక్సల్స్ మృతి

- కాల్పులతో దద్దరిల్లిన అబూజ్‌మడ్
- ఛత్తీస్‌గఢ్‌లో అతి భారీ ఎన్‌కౌంటర్
- ఏకే 47, ఎస్ఎల్ఆర్ తుపాకుల స్వాధీనం
- నెందూర్, తులతులి అడవుల్లో మావోయిస్టులు సమావేశమైనట్లు ఇంటెలిజెన్స్ సమాచారం
- 28 మంది నక్సల్స్ మృతదేహాలు లభ్యం.. ఇంకా కొనసాగుతున్న కూంబింగ్
- మృతుల్లో గ్రామస్థులూ ఉన్నారన్న అనుమానాలు
- తుదిదశలో నక్సల్స్ ఏరివేత.. బలగాలకు అభినందనలు: ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్
- ఇటీవల వరుస ఎన్‌కౌంటర్లు.. 185 మంది మృతి



# కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం

## పని చేస్తే గుర్తింపు.. దానికి నేనే ఉదాహరణ
## మరో పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెస్సే
## రాజకీయాల్లోకి నన్ను తీసుకొచ్చింది డీఎస్సే
## ఎప్పటికీ ఆయనను గురువుగానే భావిస్తాను
## రేవంత్ ఆధ్వర్యంలో హామీలన్నీ నెరవేరుస్తాం
## టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
## నిజామాబాద్‌లో సన్మానం.. బహిరంగ సభ



నిజామాబాద్, అక్టోబరు 4 : 'కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు.. రాబోయే రోజులు మీవే.. అందరికీ పదవులు వస్తాయి.. కొంత ఓపిక పట్టండి.. సీఎం రేవంత్‌రెడ్డి నేను, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అధికారం రావడానికి కష్టపడ్డాం. కార్యకర్తల కోసం పని చేస్తాం. అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తాం'.. అని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లోని పాత కలెక్టరేట్ మైదానంలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పార్టీ ముఖ్య నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో ఏళ్లు కార్యకర్తలు కష్టపడ్డారని గుర్తు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారందరినీ గెలిపించే బాధ్యత పార్టీతోపాటు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు తీసుకుంటారని తెలిపారు. పనిచేసే కార్యకర్తలకు, నేతలకు ఏదో విధంగా పదవులు దక్కేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గడపగడపకూ తీసుకెళ్లాలని, స్థానిక ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కష్టపడాలని సూచించారు. వచ్చే పదేళ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉండేలా అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందనడానికి తానే ఉదాహరణ అని చెప్పారు. ఒకప్పుడు కరాటే మాస్టర్‌గా పని చేసుకుంటున్న తనను.. డి.శ్రీనివాస్ తనను రాజకీయాల్లోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. తన రాజకీయ జీవితంలో పలు దఫాలు డీఎసను వ్యతిరేకించినా.. ఎప్పటికీ ఆయన్ను గురువుగానే భావిస్తానని తెలిపారు. తాను పీసీసీ అధ్యక్షుడిని అవుతానని కలలో కూడా ఊహించలేదన్నారు. ఈ అవకాశం కల్పించిన అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. టీపీసీసీ అధ్యక్ష పదవికి తనతోపాటు మధుయాష్కీ, లక్ష్మణ్‌కుమార్ పోటీ పడ్డారని, తనకు పదవి దక్కాక వారు కూడా తనకు శుభాకాంక్షలు తెలిపారని చెప్పారు. మూడేళ్ల క్రితం రేవంత్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా, తనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినప్పుడు సమన్వయంతో పని చేశానని, ఇప్పుడూ అదే తీరులో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో మంచి మంత్రులు ఉన్నారని, కష్టమైనా.. పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తిరిగి చెల్లిస్తూనే.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. పార్టీ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 61శాతం దక్కేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. దేవుళ్లు, మతాల పేరిట కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని మహేశ్‌గౌడ్ గుర్తు చేశారు. మతాలు, కులాల పేరిట ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. పదేళ్లలో సామాన్య ప్రజల కోసం మోదీ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లపాటు పాలించిన కేసీఆర్.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు.

### పార్టీ కోసం పని చేసిన వ్యక్తి మహేశ్‌గౌడ్

సామాన్య కార్యకర్త నుంచి పీసీసీ అధ్యక్షుడి వరకూ ఎదిగిన మహేశ్‌గౌడ్ జీవితాన్ని కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మహేశ్‌గౌడ్ అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశామని, త్వరలోనే పంటల బీమా పథకాన్ని తీసుకొస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దసరాలోపే ప్రతీ కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందిస్తామన్నారు. రేషన్‌తోపాటు అన్ని సంక్షేమ పథకాలకు ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తే తగిన గుర్తింపుతో పాటు అవకాశాలు వస్తాయని, దానికి మహేశ్‌గౌడే ఉదాహరణ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెసలో కష్టపడ్డ వారికి అవకాశాలు వస్తాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. మహేశ్‌గౌడ్, పొన్నం ప్రభాకర్, తాను కలిసి ఎన్ఎసయూఐలో పని చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. ఏళ్ల తరబడి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన పోరాడామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెసను గెలిపించాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పిలుపునిచ్చారు. పని చేసే కార్యకర్తలకు అవకాశాలు ఇస్తామని భరోసాఇచ్చారు. కాగా, నిజామాబాద్‌కు వచ్చిన మంత్రి తుమ్మల.. మార్గమధ్యలో డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)గ్రామంలోని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లారు. మండవ కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేశారు. కాగా, మహేశ్‌గౌడ్ నిజామాబాద్ వెళ్లడంతో గాంధీభవన్‌లో నిర్వహించే మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం వాయిదా పడింది. ప్రజలు, కార్యకర్తలు సోమవారం గాంధీభవన్‌కు వచ్చి విజ్ఞప్తులు అందించాలని టీపీసీసీ సూచించింది.

### టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌కు ఘన స్వాగతం

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. ఇందులో భాగంగానే రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్‌లో శుక్రవారం సదాశివనగర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సంధ్య నాయక్, వైస్ చైర్మన్‌గా జక్కుల రాజిరెడ్డితోపాటు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రైతుల పక్షాన పని చేయాలన్నారు. కాగా, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ తొలిసారి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. కాగా, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఎల్లారెడ్డి మునిసిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు. బీఆర్ఎసకు చెందిన 8మంది కౌన్సిలర్లు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరగా.. మునిసిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. మున్సిపల్ చైర్మన్‌గా పద్మ శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

# తిరుమల లడ్డూ కల్తీపై స్వతంత్ర సిట్

జరగడం సముచితమని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. నెయ్యి కల్తీ ఆరోపణలు, ప్రత్యారోపణల్లో వాస్తవాల జోలికి తాము వెళ్లడం లేదని తెలిపింది. సుప్రీంకోర్టును రాజకీయ పోరాటానికి మైదానంగా ఉపయోగించుకోవడాన్ని అనుమతించబోమని స్పష్టం చేసింది. ఈ అంశంపై మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యంస్వామి, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, సురేశ్ చవహంకే, విక్రమ్ సంపత్ దాఖలు చేసిన పిటిషన్లను పరిష్కరించింది. వాస్తవానికి ఈ పిటిషన్లపై గురువారమే విచారణ జరగాల్సి ఉండగా.. సొలిసిటర్ జనరల్ శుక్రవారం ఉదయం వరకు సమయం కోరారు. ధర్మాసనం అందుకు అంగీకరించి శుక్రవారం మొదటి కేసుగా విచారణ జరిపింది. ఉదయం విచారణ ప్రారంభం కాగానే మెహతా మాట్లాడుతూ.. ప్రసాదంలో వినియోగానికి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణల్లో నిజం ఉంటే.. ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేశారు. తాను రికార్డులు పరిశీలించానని.. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ ప్రస్తుత సభ్యులు సమర్థులని.. స్వతంత్రంగా వ్యవహరించేవారని, వారితో దర్యాప్తు కొనసాగించవచ్చని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వ అధికారి ఈ దర్యాప్తును పర్యవేక్షిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. జస్టిస్ గవాయ్ స్పందిస్తూ.. నెయ్యి కల్తీ జరగడం నిస్సందేహంగా అంగీకార యోగ్యం కాదన్నారు. స్వతంత్ర సిట్ ద్వారా దర్యాప్తు చేస్తే తనకు అభ్యంతరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అన్నట్లు తాము వార్తా పత్రికల్లో చదివామని తెలిపారు. టీటీడీ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా స్పందిస్తూ.. పత్రికల కథనాలపై ఆధారపడొద్దని కోరారు. టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) చేసిన ప్రకటనలను కూడా వక్రీకరించారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. తాము సిట్‌తోనే ముందుకు వె ళ్లాలనుకుంటున్నామని, కోర్టు ఏ అధికారినైనా ఇందులో చేర్చవచ్చని తెలిపారు. వైవీ సుబ్బారెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ స్పందిస్తూ.. సీఎం చంద్రబాబు లడ్డూ కల్తీపై ప్రకటన చేయకపోతే పరిస్థితి వేరుగా ఉండేదని.. బహిరంగంగా ప్రకటన చేశారని.. ఇది ప్రస్తుత సిట్ విచారణపై ప్రభావం చూపుతుందని, స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని నియమించడమే సరైందని అన్నారు.

### ల్యాబ్ నివేదిక ఆధారంగానే సీఎం మాట్లాడారు..

నెయ్యి కల్తీకి సంబంధించి జూలైలోనే నేషనల్ డెయిరీ డెవల్‌పమెంట్ బోర్డు (ఎన్‌డీబీబీ) నుంచి ల్యాబ్ రిపోర్టు వచ్చిందని, దాని ఆధారంగా సెప్టెంబర్లో తన వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటన చేశారని రోహత్గీ కోర్టు దృష్టికి తెచ్చారు. సిట్ దర్యాప్తునకు, దానికీ సంబంధం లేదన్నారు. ముఖ్యమంత్రి చివర్లో అన్న నాలుగు వాక్యాలను మీడియా విస్తృత ప్రచారం చేసిందని తెలిపారు. నెయ్యి తయారీలో పంది కొవ్వు ఉపయోగించారనడానికి పూర్తి ఆధారాలున్నాయని చెప్పారు. పందికొవ్వు వాడారని సీఎంకెలా తెలుసని సిబల్ ప్రశ్నించారు. ల్యాబ్ నివేదికలో ఉందని రోహత్గీ తెలిపారు. అయితే శాకాహార కొవ్వు ఉన్నట్లు అందులో ఉందని సిబల్ అన్నారు. సీఎం చంద్రబాబు గతంలో చేసిన ప్రకటనల దృష్ట్యా రాష్ట్ర సిట్ స్వతంత్రంగా దర్యాప్తు చేయజాలదని.. స్వతంత్ర విచారణ అవసరమని నొక్కిచెప్పారు. జూలై 6, 12 తేదీల్లో రెండు సార్లు ట్యాంకర్లు వచ్చాయని, వాటిని ఉపయోగించలేదని టీటీడీ ఈవో అధికారికంగా చెప్పారు కదా అని జస్టిస్ విశ్వనా?థన్ ప్రస్తావించగా.. వాటిలో కలుషిత నెయ్యి ఉందని లూథ్రా తెలిపారు. కలుషితమైన వాటిని కొండపైకి ఎలా రానిచ్చారని సిబల్ ప్రశ్నించారు. అవి గత ప్రభుత్వ హయాంలో డిసెంబరులో ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం వచ్చాయని లూథ్రా తిప్పికొట్టారు. అలాగే తొలి సరఫరాదారు నుంచి తిరుమలకు సరుకు రాలేదని తమకు సర్వీసు విభాగం నుంచి సమాచారం అందిందని తెలిపారు. లడ్డూ వ్యవహారంపై తా ము అమికస్ క్యూరీ(కోర్టు సహాయకారి)ని కూడా నియమించవచ్చని జస్టిస్ విశ్వనాథన్ వ్యాఖ్యానించారు. తాము చెప్పిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేస్తామని రోహత్గీ తెలిపారు. జస్టిస్ గవాయ్ స్పందిస్తూ.. ఆరోపణలు చాలా తీవ్రమైనవనడంలో సందేహం లేదన్నారు. సిట్‌కు ప్రత్యామ్నాయంగా స్వతంత్ర సిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో సీబీఐ, రాష్ట్ర పోలీసు శాఖ చెరో ఇద్దరిని నామినేట్ చేయాలని.. ఎఫ్ఎసఎసఏఐ సీనియర్ అధికారి మరో సభ్యుడిగా ఉండాలని అన్నారు. దీనికి అభ్యంతరం లేదని రోహత్గీ చెప్పారు.

# 30 మందికి పైగా నక్సల్స్ మృతి



చర్ల, అక్టోబరు 4: చత్తీస్‌గఢ్ అడవులు కాల్పుల మోతతో మరోసారి దద్దరిల్లాయి ఆ రాష్ట్రంలోని నారాయణపూర్, దంతెవాడ జిల్లాల సరిహద్దులోని అబూజ్‌మడ్ అడవుల్లో శుక్రవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దద్దరిల్లిన అబూజ్‌మడ్ శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా నారాయణపూర్, దంతెవాడ జిల్లాల సరిహద్దులోని అబూజ్‌మడ్ అడవులు కాల్పులతో దద్దరిల్లాయి. నారాయణపూర్, దంతెవాడ సరిహద్దు నెందూర్, తులతులి అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమైనట్లు బలగాలకు ఇంటెలిజెన్స్ నుంచి శుక్రవారం సమాచారం అందింది. ఈ రెండు జిల్లాలకు చెందిన జిల్లా రిజర్వు గార్డు (డీఆర్‌జీ), ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ)తో పాటు ఐటీబీపీ, బీఎసఎఫ్ బెటాలియన్లకు చెందిన మొత్తం 1200 మంది మావోయిస్టుల కోసం సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఓర్చా, బారాసూర్ పోలీస్ స్టేషన్ల పరిదిలోని గ్రామాలు గోవెల్, నెందూర్, తులతులి సమీపంలో శుక్రవారం ఉదయం అబూజ్‌మడ్‌లో బలగాలు కూంబింగ్ మొదలుపెట్టాయి. ఈ క్రమంలో నెందూర్–తులతులి సమీపంలో మావోయిస్టులు తారసపడి కాల్పులు మొదలు పెట్టడంతో ప్రతిగా బలగాలు తీవ్రంగా స్పందించాయి. ఇరువర్గాల మధ్య భారీస్థాయిలో కాల్పులు జరిగాయి. సాయంత్రం అడవుల్లో గాలించగా 28 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులను గుర్తించాల్సి ఉంది. గాలింపు చర్యలు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకున్న మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. బలగాల్లో ఎవ్వరికీ గాయాలు కాలేదని బస్తర్ పోలీసులు తెలిపారు. కాగా ఈ ఏడాది జనవరి నుంచి బస్తర్ డివిజన్‌లోని ఏడు జిల్లాల్లో కాల్పుల మోతలు వినిపిస్తున్నాయి. వరుస గటనలతో బస్తర్ డివిజన్ వార్‌జోన్ మారాయి. ఇప్పటి వరకు జరిగిన 12 భారీ ఎన్‌కౌంటర్లలో 185 మంది మావోయిస్టులు మృతిచెందారు. బీజాపూర్‌లో, నారాయణ పూర్, సుకుమా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంట్లరలో నక్సల్స్ పదుల సంఖ్యలో మృతి చెందారు. 2009లో జరిగిన ఎన్‌కౌంటర్ల స్థాయిలో ఈ ఏడాది నక్సల్స్ మృతిచెందినట్లు

# 4 కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ విభజన

నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గత పదేళ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలూ శ్రమిస్తూ సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డ ఆయన.. హైదరాబాద్ దశ, దిశను మార్చేందుకు తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 40 శాతం ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో నివసిస్తున్నదని.. 2028 నాటికి అది 50 శాతం దాటే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా హైదరాబాద్‌లో పట్టణ విస్తరణ, మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్, ఎఫీషియంట్, ఎఫెక్టివ్ డెలివరీ)–19 పేరుతో మూసీ సుందరీకరణ, కొత్త విమానాశ్రయాల నిర్మాణం తదితర అభివృద్ధి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రజలు, వివిధ సంస్థల భాగస్వామ్యంతో సమిష్టిగా శ్రమించి తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని కోమటిరెడ్డి తెలిపారు. మూసీని ప్రక్షాళన చేస్తామని జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. రాజకీయాలు చేయడం తగదని ప్రతిపక్షాలకు హితవు పలికారు. కాగా.. ఈ కార్యక్రమంలో అమెరికన్ కాన్సుల్ జనరల్ (చీఫ్ పొలిటికల్– ఎకానమిక్ సెక్షన్) ఫ్రాంక్ పి టల్లూటో, ఫోనిక్స్ గ్రూప్ చైర్మన్ సురేష్ చుక్కపల్లి, అలార్డ్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పూనమ్ కశ్యప్, రాంబాబు బూరుగు, అసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలోనే స్పోర్ట్స్ వర్సిటీ

సూచించారు. విదేశీ స్పోర్ట్స్ యూనివర్సిటీల సహకారం పొందేలా ఎంవోయూలు చేసుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో అనుసరించాల్సిన విధానాన్ని పాలసీలో పొందుపరచాలని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో పాటు వాళ్లకు ఇచ్చే ఉద్యోగాల విషయంలో కూడా స్పష్టత ఉండాలన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో 13 కోర్సులు ప్రారంభించాలని సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో పొందుపరిచారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పేదల హృదయాల్లో దీపం కాకా

కాకా అని పిలుచుకునే జి.వెంకటస్వామి పేద ప్రజల హృదయాల్లో దీపమై వెలిగారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా కాకా.. పేదల కోసం పని చేశారన్నారు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లోనూ కాకా అలుపెరగని పోరాటం చేశారని, 1969లో కోసం జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఆయన నిలువ నీడలేని నిరుపేదలకు గూడు కల్పించాలని గుడిసెల పోరాటం చేసి కొన్ని వేల గుడిసెలు వేయించారని అన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి సహాయ నిధికి శుక్రవారం పలువురు విరాళాలు అందజేశారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు వి.సురేందర్‌రెడ్డి, ఎస్.ఎన్.రెడ్డి.. ముఖ్యమంత్రిని కలిసి రూ.1,01,75,000 చెక్కు అందజేశారు. వీరితోపాటు విన్స్ బయో ఉత్పత్తుల సీఈవో, ఎండీ సిద్ధార్థ డాగ, ఎస్.ఎన్ డాగ రూ.51 లక్షల చెక్కును, బొండాడ గ్రూప్ సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు తమ సంస్థ తరఫున రూ.25 లక్షలు, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఎండీ కె.రామ్మోహన్‌రావు 25 లక్షలు, సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ ఎండీ కేవీ సుబయ్య, డైరెక్టర్ సోమలింగం గౌడ్ 10 లక్షలు విరాళంగా అందించారు. కాగా, జీ మీడియా గ్రూపు సంస్థల చైర్మన్ సుభాషచంద్ర సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు.


### రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఉగ్రవాద నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించే సదస్సులో పాల్గొనేందుకు ఆయన వెళుతున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలోనే రెండు రోజులపాటు సీఎం మకాం వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులనూ ఆయన కలవనున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టానికిగాను కేంద్ర ప్రభుత్వాన్ని అదనపు సాయం కోరడంతోపాటు వివిధ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరనున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను కూడా సీఎం కలుస్తారని, మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, హైడ్రా కార్యకలాపాలు, మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల దుమారం తదితర అంశాలపై వారితో చర్చించే అవకాశం ఉందని అంటున్నారు.

# మూసీ ప్రక్షాళనకు అందరూ మద్దతివ్వాలి: ఉత్తమ్

మఠంపల్లి, అక్టోబరు 4: నిజాం కాలంలో నిర్మించిన మూసీనది ప్రక్షాళనకు అన్ని వర్గాలు మద్దతు పలకాలని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. కాలుష్య భరిత మూసీని పునరుజ్జీవం చేసేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని అన్ని పార్టీల నేతలు, అన్ని వర్గాల వారు ఆహ్వానించాలన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలకు జీవనాధారమైన మూసీనదిని దశాబ్దాలుగా ప్రక్షాళన చేయకపోవడంతో కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. నది ప్రక్షాళన తర్వాత మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి 2 టీఎంసీల నీటిని గండిపేటకు, అక్కడి నుంచి మూసీ నదిలోకి తీసుకొస్తామని చెప్పారు. అంతకుముందు తండ్రి పురుషోత్తంరెడ్డి అస్థికలను కృష్ణానదిలో మంత్రి ఉత్తమ్ నిమజ్జనం చేశారు. మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ప్రవహిస్తున్న కృష్ణానదిలో వేద పండితుల ఆధ్వర్యంలో కుటుంబసభ్యులతో కలసి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు



పేర్కొన్నారు. ఇందులో ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండాలని సూచించారు. ఇక అత్యున్నత న్యాయస్థానం తీర్పును సీఎం చంద్రబాబు స్వాగతించారు. సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తునకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# రాయచోటి వైసిపి కార్యాలయంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశం



రాయచోటి పార్టీ కార్యాలయం జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 4 గత ప్రభుత్వంలో నాలుగు నెలల్లో నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించింది..స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాలు లేవు. ఒక్క ఉద్యోగ కల్పన లేదు, వున్న ఉద్యోగస్తులను తొలగిస్తోంది నేటి ప్రభుత్వం. గత ప్రభుత్వంలో గాంధీ జయంతి కు సచివాలయ, వాలంటరీ వ్యవస్థ తో గ్రామ స్వరాజ్యానికి పునాది అయ్యింది.నేటి ప్రభుత్వం లో ఉరికో మద్యం షాపు, సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ నిర్వీర్యం,త్రేతాయుగం నుంచి సనాతన ధర్మం నడుస్తోంది.నేడు సనాతన ధర్మాన్ని తానే కనబెట్టినట్లు పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారు.సనాతన ధర్మం గురించి ఎవరు కించపరిచిన దాఖలాలు లేవు.సనాతన ధర్మం పవన్ కళ్యాణ్ కు ఏందుకు గుర్తువచ్చింది.గతంలో కులాల మతాల మధ్య చిచ్చు పేట్టేవారు, ఇప్పుడు మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు.నేడు రాష్ట్రంలో ఒకపక్క అతివృష్టి, మరోపక్క అనావృష్టి సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించకుండా డైవర్షన్ పాలిటిక్స్ కు తేరాలేపారు.ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేదు. అనావృష్టి సతమవుతున్న రైతులకు అన్ని విధాలా ఆదుకోవాలి. గత ప్రభుత్వం కడప కొప్పర్తి కి ట్రినింగ్ ఇనిస్టిట్యూట్ తీసుకోచ్చింది...నేడు ప్రభుత్వం ను, రాయలసీమలో లా యూనివర్సిటీని శ్రీబాగ్ వడంబడిక ప్రకారం ఉండాల్సిన హైకోర్టును ఇక్కడ లేకుండా తరలిస్తున్నారు... రాయలసీమ ను అన్ని విధాల నిర్లక్ష్యం చేస్తున్నారు...రాజకీయ నాయకులకు ఎవరి ప్రాంతాలపై వారికి మక్కువ ఉంటుంది.. అయినప్పటికీ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉంటుంది...మహానేత వైయస్సార్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచి రాయలసీమను సస్యశ్యామలంగా ఉంచాలని ఆలోచన చేశారు...రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ దాదాపు 80 శాతం పూర్తయింది...వాటిని పూర్తిచేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి... ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నిర్మాణం కోసం 180 కోట్ల రూపాయలు నిధులు కూడా మంజూరయ్యాయి...ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన పిఆర్సి ని వెంటనే ఇవ్వాలి...ఉద్యోగస్తులకు జగన్ ప్రభుత్వం ఐఆర్ ప్రకటించింది.ఉద్యోగస్తులకు, రైతులకు, మహిళలకు, యువతకు గత నాలుగు నెలలుగా చేసింది ఏమీ లేదు...అమ్మ ఒడి లేకపోవడం వల్ల 24 శాతం బడులలో హాజరు సంఖ్య పడిపోయింది...పోలవరం విషయంపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక చూస్తే చంద్రబాబు ఎంత నిర్లక్ష్యం చేశారో తెలుస్తోంది...స్పిల్ వే పూర్తి చేయకుండానే మెయిన్ ప్రాజెక్ట్ చేపట్టడం వల్ల 2018 లో వరదల్లో కొట్టుకుపోయింది... సమస్యలు వచ్చినప్పుడు కోసం వాటి పరిష్కారం కోసం చొరవ చూపకుండా సున్నితమైన అంశాలను తెరపై తెచ్చి డైవర్షన్ పాలిటిక్స్ కు తెర తీస్తున్నారు...తిరుమల లడ్డు విషయంలో కూడా చంద్రబాబు కు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది...ఉచిత ఇసుక అన్నారు.. అది అందక నేడు భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు...శాంతి భద్రతల విషయంలో నందికొట్కూరు సంఘటన పరిష్కారం కాకమునుపే పుంగనూరులో పసి పాప ను దారుణంగా చంపేశారు...బడ్జెట్ ప్రవేశపెడితే ఏ ఏ పథకానికి ఎంత కేటాయిస్తారో తెలిసిపోతుందని ఇంతవరకు బడ్జెట్ ప్రవేశ పెట్టలేదు... కక్ష సాధింపులకు చోటు ఇవ్వకుండా సూపర్ సిక్స్ అమలు పై దృష్టి సాధించాలి...

# సూపర్ సిక్స్ ఎప్పుడూ అమలు చేస్తావ్ చంద్రబాబు"

**కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ వ్యంగ్య విమర్శలు**

**అమరావతి, పోలవరం విషయంలో బాబు కొంగ జపం**

**తిరుపతి లడ్డు కల్తీ నిజం, జంతు కొవ్వు అబద్ధం**

**నాణ్యత లేకపోతే లడ్డు ధర ఎందుకు పెంచాలి**

**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపి వేయడానికి ప్రయత్నించాలి**

**కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కూడా ఓడి పోతుంది**




జనసముద్రం న్యూస్,డబాగర్డెన్స్,విశాఖపట్నం,అక్టోబర్4, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు చేయలేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ ప్రశ్నించారు. ఆయన విశాఖపట్నం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు చేస్తామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. కానీ మూడు నెలలు కావస్తున్నా ఉచిత బస్సు ఇంకా రాలేదని మండి పడ్డారు. సూపర్ సిక్స్ పథకాలలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేదన్నారు. దమ్మంటే తెలంగాణ, కర్నాటక మాదిరిగా పథకాలు అమలు చేయాలని కోరారు. అమరావతి, పోలవరం విషయంలో కొంగ జపం చేస్తున్నారని, నిజాయితీగా రాష్ట్ర రాజధాని త్వరగా నిర్మించాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 30 వేల కోట్లు దేనికి ఖర్చు చేశారని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం రాజకీయ పార్టీలు, కాంట్రాక్టర్లకు మాత్రమే వరంగా మారిందన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగా పోలవరం మీద కూడా విచారణ చేయించాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కయినా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కేంద్రం కుట్ర పన్ని ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. సిఎం చంద్రబాబునాయుడు వల్లనే ప్రైవేటీకరణ ఆగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హర్యానా ఎన్నికల తర్వాత ఎప్పుడైనా కూలిపోతుందన్నారు. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కూడా ఓడిపోతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు అంత అదృష్టవంతుడు వేరొకరు లేరని అభివర్ణించారు. కేంద్రంలో ఆయనకు అన్ని అవకాశాలు కలిసి వచ్చాయని,ఈ మంచి అవకాశాన్ని జారవిడచకుండా అవకాశం తీసుకుని నిజాయితీగా రాష్ట్రానికి రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు.దేశంలో నిరుద్యోగం, ఆకలి, పన్నులుపెరుగుతున్నాయన్నారు. వాటి నిర్మూలన పక్కన పెట్టి రాజకీయంగా తిరుపతి లడ్డూ వివాదం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కల్తీ నిజం, జంతు కొవ్వు అబద్ధమన్నారు. తాను కూడా నెయ్యి పరిశీలించానన్నారు. నెయ్యి గడ్డ కట్టకుండా నూనె మాదిరిగా వుందన్నారు. అక్కడి సిబ్బంది అందరూ బ్రాహ్మణులు ఉన్నారన్నారు. లడ్డూ ధర 20 నుంచి 50 రూపాయలకు పెరిగిందన్నారు. లడ్డూ నాణ్యత తగ్గిందన్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు స్థాయి మరిచి మాట్లాడారన్నారు. కోట్లాది భక్తులు విశ్వసిస్తున్న వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతిని బీజేపీ, జనసేన పార్టీలు తిరుపతి కి నష్టం చేస్తున్నాయన్నారు.తిరుమల పవిత్ర కాపాడాలన్నారు. నెయ్యి ధర 700 రూపాయలు వుంటే 315 కి నాణ్యమైన నెయ్యి ఎట్లా వస్తుందని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ప్రసంగము బాధ కలిగించిందన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతున్నా తమకు రాష్ట్రంలో సరైన చర్మిష ఉన్న నాయకులు లేరని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గార సూర్యారావు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో సిఐటియు కార్మికులు ఉచిత ఇసుక కోసం ర్యాలీగా చేరుకుని ఎమ్మార్వో కి వినతిపత్రంఅందజేత






(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకా తిరుమల, అక్టోబర్ 4:

ఉచిత ఇసుక ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలైనా నేటికీ ఉచిత ఇసుక ఎక్కడుందో చెప్పాలని టిడిపి కూటమి ప్రభుత్వానికి సిపిఎం ప్రశ్నించింది ఇసుకను అందుబాటులోకి తేవాలని ఉచిత ఇసుక వాగ్దానాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం ద్వారకాతిరుమల మండలంలో ర్యాలీ అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజు మాట్లాడుతూ ఆన్లైన్ విధానంలో ఇసుక అందరికీ అందుబాటు లోకి తెచ్చామని చెప్పి 20 రోజులు దాటిందని అర్ధరాత్రి ఒక గంట మాత్రమే ఆన్లైన్ ఓపెన్ అవుతుందని దాంతో బ్లాక్ మార్కెట్ దండా గాళ్ళకే వితరణ అందుబాటులోకి వచ్చిందని వారు ఆ కొద్దిసేపు ఆన్లైన్లో బుక్ చేసుకుని అదనపు రేట్లు అమ్ముతూ సామాన్యులకు ఇసుకను దూరం చేశారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతోనే ఇలాంటి పని జరుగుతోందన్నారు చిత్తశుద్ధి లేకుండా ఏ పని చేసినా ఇలాగే ఉంటుందన్నారు గత ప్రభుత్వంలో ఇసుక రేటు కంటే ఇప్పుడే అదనంగా పెరిగిందన్నారు ఎక్కడ సామాన్యులకు ఇసుక అందుబాటులోకి రాలేదన్నారు దాంతో భవన నిర్మాణ యజమానులు చిన్నవాళ్లు చితికి పోతున్నారని కార్మికులకు పనులు లేవని వ్యాపారులకి వ్యాపారం లేక దిగాలుగా ఉన్నారని వాపోయారు ఉచిత వేసుకుని చిత్తశుద్ధితో అమలు చేసి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వము మీద ఉందని ఆయన గుర్తు చేశారు గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా మోసపూరిత విధానాలకు పాల్పడితే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు తక్షణమే ఇసుక విధానాన్ని సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును జగన్ ప్రభుత్వం అటకెక్కించిందని ఈ ప్రభుత్వం దాన్ని క్రిందకు దించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తానని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు దాన్ని నిలుపుకుంటే భవన నిర్మాణ కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కట్ట భాస్కరరావు, ద్వారకాతిరుమల సిఐటియు యూనియన్ ప్రెసిడెంట్ బండారు శివాజీ, కార్యదర్శి,ఆది కృష్ణ , దాసరి శ్రీనివాస్ ,బొంతు సింహాచలం, సురా గోపి , సుర. అంజిబాబు, రవి, పైడిపాటి నరసింహారాజు, జామ. మల్లికార్జున, వర్ధినేడి. పెద్దిరాజు (గబ్బర్ సింగ్) రవి, తదితరులు నాయకత్వం వహించారు ధర్నా అనంతరం స్థానిక తహసిల్దార్ సుబ్బారావుకు వినతి పత్రం అందజేశారు

# నారా లోకేష్ ని కలిసిన టీడీపీ నాయకులు

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 04 ( పామిడి )

పామిడి పట్టణం, గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ మరియు టిడిపి నాయకులు ఆర్ ఆర్ రమేష్,శుక్రవారం రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు మంత్రివర్యులు, నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరదబాధితుల సహాయార్థం రూ. 8.లక్షలు రూపాయల చెక్ ను నారా లోకేష్ కి అందజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకుడు ఆర్ ఆర్ రమేష్, హరీష్ పాల్గొన్నారు.





## ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ గా రవినాయుడు

**- ప్రమాణస్వీకారం మహోత్సవం దాలో పాల్గొన్న రాష్ట్ర రవాణా,యువజన,క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

విజయవాడ, జనసముద్రం దినపత్రిక అక్టోబర్,04. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ గా అనిమిని రవి నాయుడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ క్రీడా ప్రాంగణ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ రవినాయుడుకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాప్ ఎండీ గిరిష, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్. ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు గాయత్రీ దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా రెండవ రోజైన శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చింది. భక్తులు అధిక సంఖ్యలో అమ్మ వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రము ఖులు, మహిళలు పాల్గొన్నారు.



## శాప్ చైర్మన్ రవి నాయుడు ప్రమాణ స్వీకారానికి హాజరైన రాజంపేట తెలుగు యువత సభ్యులు

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4 లక్కిరెడ్డిపల్లి మండలం బి ఎర్రగుడికి చెందిన రాజంపేట తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి నవీన్ రెడ్డి, ఆధ్వర్యంలో లక్కి రెడ్డి పల్లె తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య ఇంకా కొంతమంది సభ్యులు కలిసి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం లో శుక్రవారం జరిగినటువంటి క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ గా అనిమి రవి నాయుడు ప్రమాణ స్వీకారానికి లక్కి రెడ్డిపల్లి నుంచి తరలి వెళ్లారు ప్రమాణ స్వీకారం లో రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జరగడం చూసి మంత్రి ని కలిసి , లక్కిరెడ్డిపల్లి లో ఉండే సమస్యల గురించి చర్చించి తదనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, పల్లా శ్రీనివాసరావు ను కలిసి కూటమి తరఫున, గాజువాకలో, జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పల్లా ను అభినందించి వచ్చారు



## మాచర్ల టు చెన్నై కి నూతన బస్ సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల నుండి చెన్నై కి నూతన బస్సు సర్వీసును మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అర్చకులు ఎమ్మెల్యే జూలకంటి చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాచర్ల డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్యతో కలిసి బస్సును నడిపి సర్వీసును ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బస్ సర్వీస్ వల్ల మాచర్ల మరియు పరిసర ప్రాంతాలలో వ్యాపారాలు కొనసాగించే వారికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేసే ఉద్యోగులు ఈ బస్ సర్వీస్ ను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రానున్న రోజుల్లో మాచర్ల డిపో నుండి మరిన్ని సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు.



## నూతన మున్సిపల్ కమిషనర్ ని కలిసిన కొమెర, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ధూళిపాళ్ల వేణు బాబు ని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించటం జరిగింది.



## శ్రీ కుంకులమ్మవారి దసరా ఉత్సవాలు



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, అక్టోబర్ 4: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రముఖ పుణ్యక్షేత్రంద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉప దేవాలయం అయిన శ్రీ కుంకులమ్మ అమ్మవారూ,కుంకుడు చెట్లులో స్వయంభుగా వెలసి భక్తుల కోర్కెలు నెరవేర్చే అమ్మవారిగా కొని ఆడుతున్నారుఈ ఆలయంలో ప్రతి సంవత్సరం అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు ఈ శరన్నవరాత్రులు కుంకులమ్మవారు రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు .శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజులో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారురెండవ రోజు. గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తూన కుంకులమ్మవారుశరన్నవరాత్రుల సందర్భంలో కుంకులమ్మ మాల ధారణ చేసుకుని నవరాత్రుల అత్యంతగా భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకుంటున్న ద్వారకాతిరుమల మండల భక్తులు గ్రామస్తులుఈ మాలధారణ చేసుకొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో స్మరించడం వలన తమ కోరికన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.ఈ నవరాత్రులు సందర్భంగా అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో వచ్చు భక్తులకు, మాలధరణ ధరించే స్వాములకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ సంబంధిత అధికారులు తగిన అన్ని ఏర్పాట్లు చేశారు..



## శ్రీ బాలాజీ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ రెహ్నుమ బేగం ఉత్తమ అవార్డు గోదావరి ట్రస్ట్ వారిచే

రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 4

మండలం గువ్వలచెరువులో శ్రీ బాలాజీ విద్యానికేతన్ స్కూల్లో ఉపాధ్యాయుల బృందం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కరస్పాండెంట్ సయ్యద్ రెహ్నుమ బేగం మేడమ్ గారికి ఉపాధ్యాయులు హెడ్ మాస్టర్ షేక్ దర్బార్ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూలు ఇంచార్జ్ మహేష్, టీచర్ కృష్ణవేణి, కృష్ణమూర్తి, సుబ్బయ్య, శివ శంకర్, సబిరా, సుకన్య, అనిత, ఇమ్రాబా నా, శ్రీ బాలాజీ విద్యాకేతన్ హైస్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గోపాలపురంకూటమి ఎమ్మెల్యే మద్దిపాటి




(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) కొమ్మర, అక్టోబర్ 4: ద్వారకాతి రుమల మండలం కొమ్మర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మానూరి ప్రసాద్ కుమారుడు ప్రశాంత్ 11.సంవత్సరాలు ఎనిమిక్ వ్యాధితో, బాధపడుతున్న బాలుడికి వైద్యం నిమిత్తంగోపాలపురం కూటమి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడు వైద్య నికి అవసరమైన పదిలక్షలరూపాయల చెక్కునుకొమ్మర గ్రామం వారి గృహం వద్దకు చేరుకుని మండల గ్రామ కూటమి నేతలతో కలిసిఆయన చేతుల మీదగాఅందజేశారు, బాలుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు బాలుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న వెంటనే మానవత్వం చాటుకున్నారని. తన కుమారుడికి వైద్యానికి కూటమిప్రభుత్వం అండగా నిలబడడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కుమారుడికి తల్లిదండ్రులతో పాటు కూటమి నియోజకవర్గం నాయకుడే అండగా నిలబడడం పట్టరాని సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకాసత్యనారాయణ,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నేతలు పాల్గొన్నారు..



## కస్తూరి గాంధీ 26వ పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం.

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, అక్టోబర్ 04.

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలిసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో కొత్తకోడూర్ రైల్వే కోడూరు పట్టణం అన్నమయ్య జిల్లా నివాసులు బద్వేల్ పట్టణం, బద్వేల్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగి కస్తూరి. సుజాత మరియు కస్తూరి కృష్ణయ్య దంపతుల ముద్దుల కుమారుడు కస్తూరి .గాంధీ పుట్టిన రోజు 4-10-2024 తేదీన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు గొప్ప అన్నదానం ఏర్పాటు చేశారు. జీవనజ్యోతి ఆనంద నిలయంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కస్తూరి గాంధీకి ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలిపారు ఇలాగే అన్ని ప్రాంతాల వారు అన్ని వర్గాల వారు అన్ని రాజకీయ పార్టీల వారు అన్ని రకాల సినిమా హీరోల అభిమానులు ఎవరైనా ఏ శుభకార్యాలైన మరియు ఏ ఇతర కార్యములైన అన్నదానం జరిపించాలని అనుకున్న దాతలు ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను. 9703105755, 9014184279, 9030068619, 8501005384. 9440883354

## జిల్లా సమగ్ర ఆర్థికాభివృద్ధికి 2వ వందరోజుల ప్రణాళికను రూపొందించండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి,కలెక్టరేట్ జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 4: అన్నమయ్య జిల్లా ఆర్థికాభివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖలు 2వ వందరోజుల ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి విని వీడియో కాన్ఫరెన్స్ హాలులో.. 2వ వందరోజుల ప్రణాళిక రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ ఆంధ్ర ఏ2047 తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలోని కీలక రంగాలు, అంశాల పైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పన చేసుకుని.. రానున్న రెండవ వంద రోజులు అనగా డిసెంబర్ 31 నాటికి నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలు ఏమిటి, ఏ విధంగా లక్ష్యాలు సాధించగలం, అందుకు తీసుకోవలసిన చర్యలు తదితరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31 లోగా రెండవ వందరోజుల ప్రణాళికలో భాగంగా... ఆయా శాఖలలో అమలు చేయాల్సిన ప్రధానమైన కార్యక్రమాలు ఏమిటి, ప్రతి అంశానికి సంబంధించి వాటి పరిమితులు, వాటి ప్రధాన లక్ష్యం, ఉప లక్ష్యాలు, చేపట్టే, చేపట్టాల్సిన అంశాలు, వార్షిక లక్ష్యాలు ఎంత, ఇందులో సాధించాల్సిన భౌతిక మరియు ఆర్థిక లక్ష్యం ఎంత, లక్ష్యసాధనకు తీసుకోబోతున్న చర్యలు తదితరాలలో శాఖల వారీగా జిల్లా అధికారులతో కూలంకషంగా చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఆశించిన ఫలాలు అందుకునేందుకు సమగ్ర నివేదికలు రూపొందించాలన్నారు. అలాగే రానున్న ఐదు సంవత్సరాల (2024-25 నుండి 2028-29)లో జిల్లాను అన్ని రంగాలలోఅభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికలు రూపొందించుకుని.. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఓ వెంకట్ పెద్దయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ స్టీల్ పరిరక్షణ కై మానవహారాన్ని జయప్రదం చేయండి



జనసముద్రం న్యూస్, ఉక్కునగరం,విశాఖపట్నం,4అక్టోబర్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల ఆరవ తారీకు గాజువాక నుంచి అగనంపూడి వరకు జరుగుతున్న మానవహారం జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి అన్నారు. నేడు స్టీల్ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం స్టీల్ ప్లాంట్ సి ఎం ఎస్ వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో యు రామస్వామి మాట్లాడుతూ స్థానిక స్టీల్ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలతో నియంతృత్వంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు రావలసిన హెచ్ఆర్ఏ, ఎలక్ట్రిక్ చార్జెస్ పెంపు తదితర కార్మిక ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన వివరించారు. ఒకపక్క ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయి ఉత్పత్తి చేస్తామని చెబుతూనే కార్మిక హక్కులను, ఉద్యోగ భద్రత ను తొలగిస్తూ, కార్మికులపై ఆర్థిక భారాన్ని పెంచుతూ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. కనుక యాజమాన్యం తన వైఖరిని మార్చుకొని కార్మికులపై జరుగుతున్న దాడిని తక్షణం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమాన్ని ప్రజాఉద్యమంగా మార్చడంలో భాగంగా ఆరో తారీకు జరిగే మానవహారంలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలన్న చిత్తశుద్ధి రాజకీయ నాయకులకు లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. నేడు రాజకీయ నిర్ణయాన్ని ప్రభావితం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి ఎనిమిదో తారీకు జరిగే సమావేశంలో కార్మికులు ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు కె గంగాధర్, టి వి కె రాజు, నీలకంఠం, పుల్లారావు, వి ప్రసాద్, శంకర్రావు, శ్రీనివాస్ రెడ్డి, వి మురళి, శశి రెడ్డి, శ్రీరామచంద్ర రావు, సిహెచ్ వెంకట్రావు, దేముడు నాయుడు తదితరులతో పాటు వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వఉద్యోగ విరమణ వయస్సు 62 నుంచి 58 సంవత్సరాలకి తగ్గించాలి.

### - రాష్ట్ర అధ్యక్షులు: పాణ్యం సుబ్రమణ్యం కాకినాడ



కాకినాడ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 04

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం(నిరుద్యోగుల) భవిష్యత్తు దృష్ట్యా.. 58 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు 58 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు కుదించాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఈ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం ఒక ప్రకటన ద్వారా పత్రికా రంగానికి తెలిపారు ఆంధ్రప్రదేశ్ ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు కుదించకపోవడం ప్రభుత్వాలు మారే కొద్దీ పదవీ విరమణ వయసు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ దివ్యాంగ ఉద్యోగులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 సంవత్సరాలకు కుదించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ యువతను ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని పదవి విరమణ వయసు 62 సంవత్సరాల నుండి 58 కి తక్షణము కుదించాలని రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ నందు పదోన్నతి కల్పించాలని ఆ శాఖ డీ.ఈ.ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం ప్రత్యేకంగా ఒక ప్రకటన ద్వారా పత్రికా రంగానికి తెలిపారు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు ప్రత్యేకమైన మెయిల్ ద్వారా మరియు స్పీడ్ పోస్ట్ ద్వారా మరియు వాట్సప్ ద్వారా వినతులను పంపించినట్లు పత్రికారంగానికి తెలిపారు.

## బొరగం పదవి ఏజెన్సీ కి పెద్ద పీట

### ఉమ్మడి ప.గో జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమనగు రవి కుమార్.



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

జీలుగుమిల్లి. 4 ఎపి ట్రైకార్ చైర్మన్ గా పదవి భాద్యతలు స్వీకరించిన బొరగం శ్రీనివాస్ నీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమనగు రవి కుమార్ మర్యాదపూర్వకం గా కలిశారు.శుక్రవారం బొరగం ట్రైకార్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో రవి కుమార్ పాల్గొని అభినందనలు తెలిపారు.శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు.కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏజన్సీ ప్రాంతం లో గిరిజనుల అభివృద్ధి కి తోడ్పడుతోందన్నారు. బొరగం శ్రీనివాస్ కి నామినేటెడ్ పదవిలో సముచిత స్థానం కల్పించడం పై సీయం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.



## విద్యుత్ శాఖ యస్ ఇ ని కలిసిన ఏఐటియుసి నాయకులు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 4, పల్నాడు జిల్లా నర్సరావుపేట.

పల్నాడు జిల్లా విద్యుత్ శాఖ సూపరండెంట్ ఇంజనీర్ (యస్ ఇ )గా నియమితులైన ప్రత్తిపాటి విజయకుమార్ ని నరసరావుపేట లోని వారి కార్యాలయంలో ఏఐటియుసి నాయకులు మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. యస్ ఇ ని కలిసిన వారిలో పల్నాడు జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, నరసరావుపేట టౌన్ ఏఐటీయూసీ కార్యదర్శి వైదన వెంకట్ మరియు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )పల్నాడు జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసరావు, నరసరావుపేట డివిజన్ అధ్యక్షులు ఎస్కే జానీ భాష , మాచర్ల డివిజన్ అధ్యక్షులు ఎం.బలరామకృష్ణ నాయక్, లక్ష్మీ నరసయ్య తదితరులు ఉన్నారు.





## నలబోయిన బాలశౌరి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పట్టణం లోని30వ వార్డుకు చెందినటీడీపీ సీనియర్ నాయకులు నలబోయిన బాలశౌరిఅకాల మరణానికి చింతిస్తూ వారి యొక్క పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలోమాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవత్వానికి బ్రాండ్ అంబాసిడర్ కూటమి ప్రభుత్వం

### - సీనియర్ నాయకులు నిమ్మగడ్డ అప్పారావు ఉపసర్పంచ్ మెంటే సత్తిబాబు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 04 బీ

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో ఆపదలో ఉన్న సాటి మనుషులకు ఆపన్న హస్తం అందించడమే మానవత్వామని మంగపతిదేవిపేట టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ అప్పారావు అన్నారు. గ్రామంలో ఇటీవలే అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇళ్ల కోవాడియ్య ,కండెల్లి సంసాని లకు కూటమి పార్టీ నాయకులు అండగా నిలిచారు నాయకులు కార్యకర్తల సహకారంతో వారికి 7వేల రూపాయలు నగదు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మెంటే సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరికి కష్టం వచ్చినా ఎవరికైనా ఆపదలో ఉన్నవారికి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటామన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని గన్నమని దిరాజ్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు గుదే వెంకటేష్ ,గంగుల నాగు,ఇందుగుమల్లి రమణ,యేసురి చిన్ని,వేల్పుల సతీష్ ,గంట కృష్ణ మోహన్, ఇనుగుమిల్లి రాజు,అబ్బు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## కొయ్యలగూడెం ఎంపీడీవో గా కిరణ్ కుమార్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 04బీ ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల ఎంపీడీవో గా కొమ్మా కిరణ్ కుమార్ నియమితులయ్యారు. సాధారణ బదిలీలో భాగంగా తణుకు నుండి బదిలీపై వచ్చినట్లు ఆయన మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పేర్కొన్నారు. స్వస్థలం జంగారెడ్డిగూడెం అని తెలిపారు. అదేవిధంగా ఉంద్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా చేసిన కె శ్రీనివాసరావు బదిలీ నేపథ్యంలో కొయ్యల గూడెం మండల పరిషత్ కార్యాలయంలో విధులు స్వీకరించారు. అధికారుల ఇరువురిని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్ర యమ్ ఎస్ యమ్ ఇ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ రావు ప్రమాణస్వీకార కార్యక్రమంలో యల్లటూరు శ్రీనివాస్ రాజు ,పెద్దపల్లి శేఖర్, నిమ్మనపల్లి పవన్ కుమార్

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జానసముద్రం న్యూస్ అక్టోబర్ 4



లక్కరెడ్డి పల్లి మండలం జనసేన ఇన్చార్జ్ అయినటువంటి నిమ్మనపల్లి పవన్ కుమార్, ఫాస్ట్ న్యూస్ చెర్మెన్ పెద్దేపల్లి శ్రీధర్, రాజంపేట పార్లమెంట్ జనసేన ఇంచార్జి ఎల్లటూరి శ్రీనివాస రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎం ఎస్ యమ్ ఇ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన తమ్మిరెడ్డి శివశంకర్ రావు గారు విజయవాడలోని రాష్ట్ర యమ్ ఎస్ ఎమ్ ఇ కార్యాలయంలో ఎమ్ ఎస్ ఎమ్ ఇ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరిచిన ఛైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్ రావు గారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ న్యూస్ ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దపల్లి అశోక్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు విజయవర్మ ఠాగూర్ గారు,జనసేన పార్టీ విజయవాడ ఇంచార్జ్ రాజేంద్ర గారు, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.



## నలబోయిన బాలశౌరి పార్థివదేహానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని 30వ వార్డు కు చెందిన టీ.డీ.పి సీనియర్ నాయకులు నలబోయిన బాలశౌరి అకాల మరణానికి చింతిస్తూ టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, కౌన్సిలర్ మదర్ సాహెబ్ , కోటిరెడ్డి మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా దేవి శరన్నవరాత్రులు రెండవ రోజు మహెూత్సవముల కార్యక్రమం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగరంలో గల ఆనంద ఆశ్రమంలో దేవి శరన్నవరాత్రులు రెండో రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరమ్మ అమ్మవారు శ్రీ వేద గాయత్రి గా దర్శనమిచ్చారు గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం 7 గంటల నుండి పంచామృత అభిషేకాలు అమ్మవారి అష్టోత్తర శతనామావళి. కుంకుమ పూజలు. శ్రీ గాయత్రి మహా మంత్రాన్ని పఠించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. పూజారి మనీ బాబు శర్మ. తీర్థ ప్రసాదాలు అందించారు అదేవిధంగా భైరవానంద స్వామి మాట్లాడుతూ మరసటి రోజు ధనలక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనం ఉంటుందన్నారు వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి అల్పాహారం వితరణ చేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది

## రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన పోలవరం నియోజకవర్గం బొరగం.శ్రీనివాసు





జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 04 ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, పోలవరం నియోజవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ గా నియమించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న బొరగం. శ్రీనివాస్ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి నేడు విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఏలూరు జిల్లా ఎంపీ పుట్ట.మహేష్ కుమార్ , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికార పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సీనియర్ నాయకులు ఎం.సోంబాబు , కన్నాపురం తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ కాగితాల.గణపతి , కుమారస్వామి , ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల.చిన్నబాబు మాజీ సర్పంచ్ మడకం. వెంకటేశ్వరరావు , ఐపిటిడి జిల్లా కార్యదర్శి విప్పి చందు, బొరగం.శ్రీనివాసులకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలవరం నియోజవర్గ కూటమి నాయకులు , శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి,

## క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వెల్దండ,అక్టోబర్,05(జనసముద్రం న్యూస్) నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.లేఔట్ రెగ్యులేషన్ స్కీమ్ లో భాగంగా గతంలో ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న మహమ్మద్ రషీద్ ప్లాటును జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. వెల్దండ మండల కేంద్రంలోని ఇంపీరియల్ హెూమ్ న్యూ కాలనీ పరిధిలోని సర్వేనెంబర్లు 714,715, 716,667,668 నందు ప్లాట్ నెంబర్లు 30,35 ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీ గిరి ప్లాటు వివరాలు, ఈసీ వివరాలను అడిగి తెలుసుకున్నారు,దరఖాస్తు చేసుకున్న యజమాని స్థల డాక్యుమెంట్లను,ఫ్లాట్ విస్తీర్ణం రోడ్డు హద్దులను కలెక్టర్ పరిశీలించారు. పరివేక్షణ బృందాల అధికారులు తమ మొబైల్ ద్వారా నమోదు చేసే వివరాల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంబంధిత దరఖాస్తు లను అధికారులందరూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన దరఖాస్తుల్లో న్యాయబద్ధంగా ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించాలని సూచించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రతిపాదికన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, అధికారులు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను న్యాయపరమైన



చిక్కులను జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీ ఓ లక్ష్మణ్, నిటిపారుదల ఏఈ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో ఏలాంటి తప్పులు జరుగకుండా పకడ్బందీగా వివరాలను నమోదు చేయాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పొట్రు అధికారులను ఆదేశించారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 04:శుక్రవారం మూడు చింతల పల్లి మండలంలోని పోతారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో నమోదైన వివరాల నివేదికలను జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా తో కలిసి కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సర్వేలో కుటుంబాల వివరాలను తప్పులు దొర్లకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సర్వేలో కుటుంబాల వివరాలను పారదృకంగా సేకరించాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళలను యజమానులుగా నమోదు చేయాలన్నారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలోని కొన్ని సమస్యలను తీర్చాలని కలెక్టరుకు అర్జీలను అందజేసారు. కలెక్టరు సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.ఈ పర్యటనలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవ చింతన అలవర్చుకోవాలి - సింగిల్విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,అక్టోబర్, 05(జనసముద్రం న్యూస్)

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు వెల్దండ మండల కేంద్రంలో రెండవ రోజున అమ్మవారు గాయత్రి దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని లిస్థానిక సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ స్థానిక నేతలతో కలిసి దర్శించుకున్నారు.మండప ప్రాంగణంలో అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవ చింతన అలవాటు చేసుకోవాలని, దైవభక్తి కలిగి ఉండాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను భారీ డీజే లకు తావివ్వకుండా భజన కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ ని ఘనంగా శాలువతో సన్మానించారు కార్యక్రమంలో పాల్గొన్నవారు రాజయ్య పాండు పుల్లయ్య మల్లేష్ గౌడ్ రాఘవేందర్ మహిళలు పాల్గొన్నారు



## మూడుచింతలపల్లి లో నిర్మిస్తున్న తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 03:నూతనంగా నిర్మిస్తున్న మూడుచింతలపల్లి తహసీల్దారు కార్యాలయంలో రికార్డులను సరైన విధంగా భద్రపరిచేలా స్టాంగ్ర్ రూమ్ లను ఆధునీకురణ పద్ధతులతో నూతన భవనాన్ని నిర్మించి, నిర్మాణం ఒక ఉదాహరణగా ఉండేలా చూడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తహసీల్దారు వెంకట నర్సింహారెడ్డికి సూచించారు. శుక్రవారం మూడుచింతలపల్లిలో నిర్మిస్తున్న తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అద్దెభవనంలో ఉంటున్న తహసీల్లారు కార్యాలయానికి సొంత భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ, కార్యాలయ నిర్మాణంలో రికార్డులను సరైన విధంగా భద్రపరిచేలా స్టాంగ్ర్ రూమ్ లను ఆధునీకురణ పద్ధతులతో నిర్మించాలని అన్నారు. కంప్యూటర్ రూములు, సిబ్బందికి, కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఇంకా ఎన్నిరోజులలో నిర్మాణం పూర్తవుతుందని, ఇప్పటి వరకు ఎంత ఖర్చు ఐందని, ఇంకా ఎంత ఖర్చు అవుతుందని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.



## ఏకశిల జూనియర్ కాలేజీ లో బతుకమ్మ సంబరాలు

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్4శుక్రవారం రోజున ఏకశిల జూనియర్ కాలేజీ లో హనుమకొండ నందు ముద్ద పప్పు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు,బంతి, చామంతి, గునుగు, గోరంట తో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.తెలంగాణ పండుగలు మనిషికి మనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినవి అని కావున మన సాంప్రదాయాలు సంస్కృతులు ముందు తరం కూడా తెలియాలంటే కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్,ఎం స్వప్న జితేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి,రాజి రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### అంగన్వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చూడాలి





వెల్దండ,అక్టోబర్,05(జనసముద్రం న్యూస్) నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,కుటుంబ సభ్యుల వివరాల సేకరణ,డిజిటల్ కార్డుల జారీ కోసం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్,అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని కంటోని పల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామ పరిధిలో కేశమోని పెంటమ్మ, జావాజీ నాగమ్మ ల ఇండ్ల వద్ద కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెంటమ్మ,నాగమ్మ ల యజమానుల ఇంటి వివరాల నమోదును ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా పోయినా డేటా బెస్ లో పరిశీలన చేశారా అని టీమ్ లీడర్ ను అడిగారు.డేటా బేస్ లో పేర్లు ఉన్న వారికి ఫారం 1 లో పేర్లు నమోదు చేసుకొని డేటా బేస్ లో పేర్లు లేని వారి వివరాలు ఫారం 2 లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను నమోదును యజమానులు చెప్పే వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు. ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని పెంటమ్మను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ,ఫ్యామిలీ డేటా బేస్ ఆధారంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలని అన్నారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, ఇతర కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ సూచించారు.నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. కుటుంబ యజమాని సూచించిన ప్రకారం కుటుంబాల వివరాల పేర్లను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు,ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కార్డులు ఇవ్వాలని ఉద్దేశంతో ఉందని దానిని మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు వీటిపై ఎలాంటి అపోహలకు లోను కావలసిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది కేవలం కుటుంబ గుర్తింపు కోసమే డిజిటల్ కార్డులను జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి సరఫరా అవుతున్న గుడ్లను, సన్న బియ్యంనాణ్యతను పరిశీలించారు. బియ్యం లో ఏమన్నా పురుగులు వస్తున్నాయని అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. గుడ్డు పరిమాణం చిన్నగా ఉంటే తీసుకోరాదని అందుకు తగ్గ బరువు ఉండే గుడ్లను మాత్రమే తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల ప్రమాణాలను పరిశీలించారు. అంగన్వాడీలో ప్రతి విద్యార్థి ఏబిసిడిలు, చిత్రాల గుర్తింపుతో పాటు తెలుగు ఆంగ్ల గేయాలు ఆలపించేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ టీచర్ పనితీరుపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రానికి ఏర్పాటుతోపాటు ఆట వస్తువులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కంటోన్ పల్లి గ్రామానికి రోడ్డు వసతి కల్పించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా అందుకు కలెక్టర్ స్పందించి గ్రామానికి మెరుగైన బీటీ రోడ్డు ఏర్పాటు అవుతుందని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డిఓ శీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ కబడ్డీ అసోసియేషన్ ను రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలిచేలా కృషి చేస్తా..

### అత్యుత్తమ గౌరవం వచ్చేలా ప్రత్యేక దృష్టి పెడుతా..

### కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు

### చైర్మన్ రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా

### కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు




జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి..కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలిచేలా శాయశక్తుల కృషి చేస్తానని కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నికైన వెలిచాల రాజేందర్ రావు ను కరీంనగర్లోని వారి నివాసంలో శుక్రవారం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాజేందర్ రావును సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులను రాజేందర్ రావు సత్కరించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా కబడ్డీ టోర్నమెంట్లు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ పెడుతానని పేర్కొన్నారు. అదేవిధంగా కబడ్డీ అసోసియేషన్ కు అత్యుత్తమంగా గౌరవం పెంపొందించేలా పనిచేస్తానని, అందుకు తగ్గ ప్రతిఫలం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ కబడ్డీ అసోసియేషన్ ను ఉత్తమంగా తీర్చిదిద్ది మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా సహకరిస్తానని చెప్పారు. ఎల్లప్పుడూ ప్రతినిధులకు అందుబాటులో ఉంటానని, కరీంనగర్లో అత్యధికంగా మ్యాచ్ లు నిర్వహించేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగుతానని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. రాబోయే రోజుల్లో అందరం కలిసి అసోసియేషన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మల్లేశం గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, జాయింట్ సెక్రటరీ రామనంద తీర్థ, రెఫరీ బోర్డు చైర్మన్ వీరన్న, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వంతడుపుల శ్రీనివాస్, కార్యదర్శి యూనుస్ పాషా, ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 04: దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు అమ్మవారిని వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ ఫస్ట్ లైన్ లో మహా గౌరీ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత అమ్మవారికి గురువారం రాత్రి మొదటి రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి యూత్ అసోసియేషన్ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అరిష్టాలు తొలగిపోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరారు. ఈ సంవత్సరం మహాగౌరీ అసోసియేషన్ సభ్యులు అమ్మవారిని ఏర్పాటు చేయడం జరిగిందని, తొమ్మిది రోజులపాటు అమ్మవారు పది రూపాయలలో అవతరించే అలంకరణలు చేసి, ప్రత్యేకమైన నిష్ఠలతో పూజలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్ రేవంత్ రెడ్డి, సిహెచ్ మాదేష్, ఎం జస్వంత్, జి విక్రమ్, ఎం కార్తీక్, ఎస్ సాయికిరణ్, వి అంజన్, వి సాయి, కె సాయి, టి ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, కె సంతోష్, ఎస్ మల్లారెడ్డి, ఎస్ నరసింహారెడ్డి, బి శ్రీనివాస్, కె రామ్మూర్తి చారి, ఎం బాబు నాగ శ్రీనివాస్, డి శశి వత్సల్, రాందాస్, స్థానిక కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఏం ఆర్ ఓ ఆఫీస్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు మండలంలోని గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులకు ఉన్నత అధికారులు తో పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు ఎమ్మార్వో ముద్దసాని రమేష్, ఎంపిడిఓ ఖాజా మొయినోద్దీన్, వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ తాజా జెడ్పిటిసి గీకురు రవీందర్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత ,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మండల సీనియర్ నాయకులు కోనేటి రాములు, కవ్వంపల్లి సంజీవ్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామాల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎలగందుల లక్ష్మణ్, శివకుమార్, సీనియర్ నాయకుడు సత్యనారాయణ, గందె రాజయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు ఠాగూర్ రానా ప్రతాప్, ఎలగందుల శివకుమార్, కాంగ్రెస్ నాయకుడు ఖాతా తిరుపతి,ఠాగూర్ దిలీప్ సింగ్, గజ్జల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు మరచిన ప్రభుత్వం.

### -ఆవేదన వ్యక్తం చేస్తున్న తెలంగాణ ఆడబిడ్డలు.



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం ప్రతినిధి కథనం:- 04సెప్టెంబర్. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల మేధపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఒక ప్రకటనలో మాట్లాడుతు.తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డల కోసం ప్రతి ఏడాది కోటి బతుకమ్మ చీరలు పంపిణి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరచిపోయిందని పండుగ సమీపిస్తున్న ఇప్పుటి వరకు చీరల పంపిణి ఊసేలేదు. పేరుకే నాణ్యత గల చీరలు పంపిణి చెయ్యాలని అధికారులను అదేశించామని ప్రకటనాలకేపరిమితం అయ్యారు తప్ప. పండగ సమీపిస్తున్న కనీసం కానుకలు ఇచ్చే అంశం కూడా తెరపైకి రాలేదు అని ఝరా సంఘం మండల బిఅర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ తెలిపారు.. దీంతో ఆడబిడ్డలు మనోవేదన చెందుతున్నారు. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే బతుకమ్మ చీరలకు మంగళం పాడడం పై సర్వత్ర విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. గత సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణి రాష్ట్రములో ఆడబిడ్డల సంతోషం కీ కారణం అయిందని అన్నారు రేవంత్ రెడ్డి పాలనలో ఏడ్పులు. కులగొట్టాడాలే నడుస్తున్నాయి అని అన్నారు.



# ప్రభుత్వాలు పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ,అక్టోబర్, 05(జనసముద్రం న్యూస్) చరకొండ మండలం తూరకలపల్లి గ్రామనికి చెందిన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందరు. ఈమేరకు ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన (అరవై వేల రూపాయలు)60,000రూపాయలచెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో నాగులు నాయక్,మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి,రూపం వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ పండుగ సంబరాలు

# ముఖ్యఅతిథి డాక్టర్ ఉమ మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 4



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సాయి దత్త ఒకేషనల్ (నర్సింగ్) కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఉమ మురళి నాయక్ విచ్చేసి విద్యార్థులతో బతుకమ్మ ఆడి పాడి అనంతరం వారు మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి మంచిగా చదువుకొని ఉన్నంత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ముద్ద మల్లేష్ ప్రిన్సిపాల్ బానోత్ మంగీలాల్ శ్రీనివాస్ కిషన్ వెంకన్న జ్యోతి సుధారాణి పావని నాగశివ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రావిరాల గ్రామంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్

# అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్, బేరా సొసైటీ ప్రతినిధులు

మహా బుబాబాద్ జిల్లాప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4 మహాబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ బేరా సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో పంపిణీ చేశారు. గత కొన్ని రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా అని అతలాకుతలం చేసిన వర్షం కారణంగా నిరాశరసులైన రావిరాల గ్రామానికి తమవంతుగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పటల్ బేరా సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 800 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, పిల్లలకు మహిళలకు న్యూట్రిషన్ కిడ్స్ అందించడం జరిగింది. లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ రొయ్యూరు సురేష్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మహబూబాబాద్ జిల్లాని వర్షంఅన్ని విధాలుగా నష్టం చేసింది. రావిరాల గ్రామంలో చెరువు కట్ట తెగి, ఇండ్లు నీట మునిగి ఆస్తి నష్టం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలి. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ ఆధ్వర్యంలో మేము మా వంతుగా రావిరాల గ్రామానికి ఎంతోకొంత మేలు చేయాలి అనే ఉద్దేశంతో ఈ నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం, విద్యార్థినీ విద్యార్థులకు న్యూట్రిషన్ కిడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ సెక్రటరీ, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్, బేరా సొసైటీ చైర్మన్ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం రావిరాల గ్రామానికి, చాలా నష్టం వాటిల్లింది. అది తెలుసుకొని మేము మా వంతుగా లైన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ బేరా సొసైటీ ఆధ్వర్యంలో రావిరాల గ్రామానికి వచ్చి సహాయం చేయడానికి మాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మీ గ్రామంలో ముందు ముందు చాలా నిర్వహిస్తామని హామీ ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, బేరా సొసైటీ ప్రతినిధులు, సంపత్, రమేష్, శీను, రావిరాల గ్రామ నాయకులు, నెల్లికుదురు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మికుల ప్రాణాలకు అభయ హస్తం - కాటమయ్య రక్షణ కవచం - మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

మహబూబాబాద్ పార్లమెంట్ డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల రక్షణ కోసం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకకిట్ ఏర్పాటు చేయగా గౌడన్నలకు కాటమయ్యరక్షణ కవచం పంపిణీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ మరియు ప్రభుత్వవిప్,డోర్నకల్శాసనసభ్యులుడాక్టర్రామచంద్రనాయక్ ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఏర్పడి 50 వసంతాలు పూర్తయిన సందర్భంలో




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

మహబూబాబాద్ లోని స్థానిక గిరిజన భవన్ లో అర్థ శతాబ్దోత్సవ సభను నిర్వహించారు. పీడీ ఎస్ యూ రాష్ట్ర మాజీ నాయకులు బలాష్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్, పిడిఎస్యు రాష్ట్ర మాజీ నాయకులు కె గోవర్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానము, సమసమాజం, నూతన ప్రజాస్వామ్య విప్లవం లాంటి ఉన్నత ఆశయాలతో ఏర్పడిన సంస్థ పిడిఎస్యు అని, 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్యు బాధ్యతగా కొట్లాడుతూనే విద్యా ప్రవేటికరణ, కార్పొరేటీరణకు వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. సాంప్రదాయ, సంస్కరణ వాద విద్యార్థి సంఘాలను తుత్తినీయం చేస్తూ విద్యార్థులందరికీ విప్లవ చైతన్యాన్ని అందించిన సంస్థ అని, విద్యార్థులందరిని ఉద్యమాల బాట పట్టించిన సంస్థ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అని పేర్కొన్నారు.ఆ స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే సమాజం కోసం సాగే పోరాటంలో భాగ్యస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పి డి ఎస్ యు మాజీ నాయకులు కే గోవర్ధన్ మాట్లాడుతూ విప్లవ ప్రస్థానంలో అనేకమంది విద్యార్థి రత్నాలు పిడికిలి ఎత్తి పి డి ఎస్ యు కొరకు తమ ప్రాణాలు తృణప్రాయంగా అర్పించారని కామ్రేడ్ జార్జిరెడ్డి మతోన్మాద శక్తుల దాడిలో ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొరిగాడని, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి ఎమర్జెన్సీ సీక్రెట్ చీకట్లో నాటి నియంతృత్వంలో పాలకుల దోపిడీ తూటాలకు తమ ప్రాణాలను అర్పించారని, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి, స్నేహలత, మారోజు వీరన్న, మధుసూదన్ రాజు యాదవ్, యానాల వీరారెడ్డి, రమణయ్య లాంటి ఎందరో విద్యార్థి నేతలు తమ విలువైన ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి ఇచ్చి ఈ సంస్థను సమున్నతంగా నిలబెట్టారని వివరించారు. అందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్య కోసం, సమాన అవకాశాల కోసం సమరశీల పోరాటాలను నిర్వహించాలని తద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవ అవగాహనతో విద్యార్థులంతా సమ సమాజం కోసం పోరుసల్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, పి డి ఎస్ యు పూర్వ నాయకులు మండల వెంకన్న, గౌని ఐలన్న, బండారి ఐలన్న , పి డి ఎస్ యు రాష్ట్ర అందరూ అధ్యక్షులు భువనగిరి మధు, జిల్లా అధ్యక్షులు ఏం నాగరాజు, టి హరీష్,కవి, గాయకుడు కొమిరే సాకి, న్యాయవాది మామిడాల సత్యనారాయణ, రాకేష్, బి నారాయణ, జనార్దన్ రాజు, సోమ విష్ణువర్ధన్, సోమారపు ఐలయ్య, లింగన్న, కే శ్రీనివాస్ అడ్వకేట్, సాగర్, తేల్లా శ్రీనివాస్, పాత్రికేయులు ఉపేందర్ మహబూబాబాద్ ప్రాంత పూర్వ పి డి ఎస్ యు నాయకులు, సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి నిధులు కేటాయించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరుతూ కాళోజివాకర్స్అసోసియేషన్ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ని కలవడం జరిగింది. స్టేడియం అభివృద్ధికి సంబంధించి కావాల్సిన నిధులు, చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపీ కి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ స్టేడియం అభివృద్ధి కోసం 30 లక్షలరూపాయలుమంజూరు చేయడానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ గారికి కాళోజి వాకర్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు రాచకొండ ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఆవునూరి రవి, కాసిం, మేడ వెంకటేశ్వర్లు రాచకట్ల రవి, గంధసిరి మురళి, పూజారి వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## నూతన శ్రీ మాధురి మెడికల్ షాప్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్




జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

భువనగిరి పట్టణంలోని స్థానిక 13వవార్డులో శ్రీ మాధురి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నరసింహ చారి చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసరమైన అందుబాటులో సరసమైన ధరలకు మందులు లభించును ఇక్కడ అన్ని రకాల మెడిసిన్ లభిస్తాయి మెడిసిన్ హోమ్ డెలివరీ చేయబడును ఈ షాపు దినదినం ఎంతో అభివృద్ధి చెందాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో చింతకింది శ్రీధర్ రామకృష్ణంరాజు, ప్రొప్రైటర్ తప్పట్ల కాశీనాథ్ గౌడ్ మాధురి, తప్పట లక్ష్మయ్య గౌడ్, కిష్టమ్మ, సత్తయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, జానకిరామ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ కలని లో డిజిటల్ సర్వే



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

భువనగిరి పట్టణంలో ని స్థానిక అర్బన్ కలని లో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన డిజిటల్ సర్వే ప్రారంభించరు ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ రామాంజనేయుల ఎమ్మార్వో మరియు అధికారులు ఇంటిటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు పాస్తుపుల సాయి కిరణ్. తదితరులు పాల్గున్నారు.

## దళితులకిచ్చిన హామీలను అమలు చేయాలి కెవిపిఎస్ డిమాండ్ మధిర ఎస్సీ కాలనీలో కెవిపిఎస్ జెండావిష్కరణ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 04, గత ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కాలనీలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ కార్యదర్శి సిరపంగి కిరణ్ కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ దళితులపైన కుల వివక్ష దాడులు,హత్యలు,అత్యాచారాలుకొనసాగుతున్నాయని,వీటినిఅరికట్టాల్సినటువంటిప్రభుత్వాలు,పోలీసులు సరిగాపట్టించుకోకపోవడంతో దళితులపైన దాడులు విపరీతంగాపెరుగుతున్నాయనివారు విమర్శించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2న ఏర్పడి జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించిందని వారు తెలిపారు. అనంతరం కెవిపిఎస్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్ష,కార్యదర్శులుగా ఒట్టిపోగు సైదులు, సిరపంగి కిరణ్ లతో పాటు మరో 12మందితో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, పల్లెకంటి విల్సన్, కెవిపిఎస్ గ్రామ నాయకులు మంద నాని, ఎల్లంకి నాగేశ్వరావు, ఒట్టిపోగు ఏసు, గద్దల కుమారి, మంద బుజ్జి, జములమ్మ, వెంకట్, గద్దపల్లి ప్రభాకర్,యాకోబ్, రవి, గద్దల శాంతారావు, మేకల రాజాలతోగ్రామనూతనకమిటీఎన్నికయ్యింది.సామాజిక అభినందనలు ఒట్టిపోగు సైదులు, అధ్యక్షులు సిరపంగి కిరణ్, కార్యదర్శి కెవిపిఎస్ గ్రామ కమిటీ, మధిర టౌన్

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,

మహబూబాబాద్జిల్లాలోనిమున్సిపల్,గ్రామపంచాయతీ పరిధిలలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ లను క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల వారీగా పరిశీలించి ఇలాంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు,

ఇరిగేషన్ శాఖ వారు ఎఫ్ టీ ఎల్, రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాలా, తదితర భూములను,పరిశీలించాలని,మున్సిపల్ పంచాయతీ సిబ్బంది డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్ పరంగా పరిశీలించాలన్నారు,దరఖాస్తుదారులకు జాయింట్ సర్వే బృందం ముందస్తు సమాచారం తెలిపి క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు వాస్తవాలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులులేకుండాఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అందుకుగాను ఎల్ వన్, ఎల్ టు, బృందాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు, ఈ సమీక్షా సమావేశంలో మహబూబాబాద్తొర్రూర్ ఆర్డీవోలు అలివేలునరసింహారావు,డిపిఓహరిప్రసాద్,డిటిసిపిని -యిరాం,తహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీ ఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**- దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనకు సహాయాన్ని అందించిన సమ్మి గౌడ్**

**- జగన్మాత 9 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామం లో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా విగ్రహ ప్రతిష్టాపనకు హాజరై మహిళా సోదరమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు గౌడ్...విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రతీ రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా తొమ్మిది రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించారు.

ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ

ఆ దుర్గామాత తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కాట్రపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని ఆ తల్లిని కోరుకున్నారు.

అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానానికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు

ఈకార్యక్రమంలోపాల్వాయి శ్రీనివాస్ రెడ్డి,కొండపల్లి రాకేష్ రెడ్డి,బూర కనకయ్య గౌడ్,జల్లేయాకాంబరం, బూర సురేష్ గౌడ్,చీకటి ప్రశాంత్ గౌడ్,శీలం మహేష్,సంతోష్, శ్రావణ్,ప్రకాష్,సుధాకర్, సాయి,వెంకన్న,రాజు, మహిళా మణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రైతులకు రుణమాఫీ చేయాలని ఒక్కరోజు దీక్ష

**- రైతు పిఎసిఎస్ సొసైటీలో అక్రమాలను విచారణ చేపట్టాలి...**

**- రైతు రుణమాఫీలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ వంచన..**

**- రైతు సంక్షేమం కోసమే బిజెపి పార్టీ పోరాడుతుంది.**

**- చందుపట్ల పిఎసిఎస్ అక్రమాలపై విజిలెన్స్ కోరుతా విజిలెన్స్ కోరుతూ..**

**-రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ఇవ్వాలి..**





తెలంగాణరాష్ట్రంలోనిదేవాలయమీదఅన్నిదేవాలయాల మీద ప్రమాణం చేసి ప్రమాణం చేసి రాష్ట్ర రైతులకు రాష్ట్ర రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కంగ్రాగస్టులోపు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి రైతులకు సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని అసెంబ్లీబిజెపి పక్ష నాయకుడు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు చిర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో చందుపట్ల గ్రామంలో చందుపట్ల పిఎసిఎస్ సొసైటీ బ్యాంకులో రైతులకు రుణమాఫీ కాలేదని రైతు దీక్ష నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి శాసనసభ పక్ష నేత ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ చందుపట్లసొసైటీ బ్యాంకులో రైతులకు జరుగుతున్న అన్యాయంగురించిపాలకమండలని హెచ్చరించారు. చందుపట్లసొసైటీలోజరిగినఅక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలని దోషులను శిక్షించాలని రైతులకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు నేను ఇక్కడికి వెళ్లిన వెంటనే విజిలెన్స్ వారికి మరియు ఫైనాన్సు డిపార్ట్మెంట్ కు లేఖ రాస్తానని రైతులకు న్యాయం జరిగే వరకూ రుణమాఫీ అయ్యేవరకు భారతీయ జనతా పార్టీ చందుపట్ల సొసైటీ రైతుల పక్షాన అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు కసం వెంకటేశ్వర్లు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్త , ఉట్కూరి అశోక్ గౌడ్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ , కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి , కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుపకీర్ రాజేందర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మాటూరి అనిల్, గౌడ్ నాగు వినోద్ కుమార్, చందుపట్ల బూతు అధ్యక్షులు కరుణాకర్ సాయి, నాయకులు దంతూరి భాస్కర్ గౌడ్, నందు చారి, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు బుగ్గ దేవేందర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్, నాయకులు క్యాసని శ్రీనివాస్ యాదవ్, వద్దే బోయిన వెంకటేష్, మట్ట ఆంజనేయులు, నల్లమ శేఖర్ గౌడ్, కొత్తపెల్లి చంద్రశేఖర్, సాధినేని ఉపేందర్, బూరుగు మణికంత, బబ్బూరి సురేష్ గౌడ్, ఎనబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో టీచర్లది క్రియాశీలక పాత్ర:ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) అక్టోబర్ 4 : పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలి అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యా సదస్సు ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ,ప్రొఫెసర్ కోదండరాం తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాకముందు ఉపాధ్యాయురాలుగా టిపిటిఎఫ్ లో పనిచేశానని, ఉపాధ్యాయుల సమస్యలు తనకు తెలుసని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఉపాధ్యాయురాలిగా, రాజకీయనాయకురాలిగాఎదిగాననివ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని, అందులో తాను కూడా పాల్గొన్నానని అన్నారు. తెలంగాణ భవిష్యత్తు ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మందిఉపాధ్యాయుల రూపంలో ఉందని చెబుతానని



ఉద్ఘాటించారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగాఅవమానించారోచూసామనిపేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొదటిసారి హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పదోన్నతులుపొందినఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించి వారి బాగోగులు తెలుసుకున్నారని గుర్తు చేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చ జెండా ఊపి,సెకండరీ గ్రేడ్ టీచర్లు, భాషా పండితులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారని తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించి మెరుగైన ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు వేణుగోపాల్,టిపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు హనుమండ్లు, రామచందర్,మనోహర్ రాజు ప్రొపెసర్లక్ష్మీనారాయణ,వినాయ బాబు,ఉపాధ్యాయ నాయకులు కొండల్ రెడ్డి, రఘునందన్,ఆత్రం భుజంగరావు, అశోక్ నాగిరెడ్డి,రవీందర్ రెడ్డి, ఆర్ ఎస్ వి రవి, కొండల్,33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# భద్రాచలంన్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరణ

జనసముద్రం అక్టోబర్4 బ్యూరోచీఫ్ : న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ కరీం పై మదనపేట పోలీస్సిబ్బంది దౌర్జనానికి నిరసనగా మంగళవారం భద్రాచలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో న్యాయవాదులు వారి విధులను బహిష్కరించారు. జ్యూడిషల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వరరావు కు బార్ అధ్యక్షులు కోట దేవదానం,ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాస చారి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూన్యాయవాదిపైపోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించినందుకు నిరసనగా కోర్ట విధులుకు దూరంగా ఉండనున్నట్లు తెలిపారు.

న్యాయవాది మహ్మద్ అబ్దుల్ కరింమ్ ను మదనపేట పోలీసు సిబ్బంది అమానుషంగా కొట్టడం వల్ల న్యాయవాదికి తీవ్ర గాయాలు



అయ్యాయని ఈ నేపథ్యంలో భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు తోటి న్యాయవాది కిమద్దతుగా గురువారం కోర్టు విధులను విరమించు కోవాలనిసంఘీభావంఐక్యతనుతెలియజేయడానికి విధులు భహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షులు ఎంవి రమణ జాయింట్ సెక్రటరీ విద్యాధరి కోశాధికారి బందారు రమేష్ లైబ్రరీ సెక్రెటరీ పేరాల



వెంకటేశ్వర్లు,సీనియర్న్యాయవాదులు కే విద్యాసాగర్ ఎంవిప్రసాద్కేశ్రీమన్నారాయణదాగంఆదినారాయణ వైయస్సార్ శర్మ దన్నాన రాము బందారు అరుణ్ చంద్ కె అరుణ శ్రీ, నర్మద, కాపుల ప్రకాష్ అవులూరి సత్యనారాయణ సాధన పల్లి సతీష్, ఎస్ మల్లేష్ పి తరుణి సున్నం రమేష్ , ఉలవల సురేష్, బిశారద,మాధవి,బూరంరామకృష్ణఏఅంజలి,రవితేజ, పాల్గొన్నారు.

## ఏఇఇ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన నవీన్ ను సన్మానించిన నాయకులు..



దామరచర్ల మండలం.అక్టోబర్ 4.(జనసముద్రం న్యూస్): విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ అన్నారు,దామరచర్ల మండల పరిధిలోని నునావత్ తండాకు చెందిన నవీన్ అనే యువకుడికి ఇటీవల వెలువడిన ఏఇఇ ఫలితాల్లో ఉద్యోగం సాధించడాన్ని హర్షిస్తూ గ్రామస్తులు మరిము చదువుకున్న పాఠశాల ఆధ్వర్యంలో భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ పాల్గొన్నారు,అనంతరం మాట్లాడుతూ తన ప్రతిభను జయించడానికి కడు పేదరికన్ని సైతం ఎదుర్కొని ఇ స్థాయిలో ఉద్యోగం సాధించడం నిజంగా ఇ ప్రాంతానికి చాలా గర్వకారణం అని ప్రతి ఒక్కరు నవీన్ ని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్తులో మంచి స్థానంలో ఎదగాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లలిత హాతిరం,ఎంపీపీ నందిని రవితేజ,సైదా నాయక్,మట్టారెడ్డి,ఎంఇవో బాలాజీ నాయక్,బిక్షం,రమేష్,శ్రీహరి,దాస్య,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణ 6వ వార్డ్ లోని పలు సమస్యల గురించి... స్థానిక ఎంపి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు,ఎమ్మెల్యేకు సత్యంకు వినతి





చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ లోని పలు సమస్యల గురించి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని మరియు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది 6వ వార్డ్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ మరియు సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజ్ నిర్మాణాల గురించి కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సాతార్ల హన్మయ్య కళ్లేపల్లి అరవింద్, కళ్లేపెల్లి కనుకయ్య వడ్లురి శ్రీనివాస్ లింగంపల్లి ఓదయ్య పాలూరి ప్రసాద్ కోదాటి రాజయ్య, కళ్లేపల్లి ఎవన్ గోపాల నర్సింగం కళ్లేపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమతి లేని లేఔట్స్ ప్లాట్లు పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి శిరీష



మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4 మునగాల మండలంలో అనుమతి లేని గ్రామపంచాయతీ లేఔట్స్ ప్లాట్లు రెగ్యులరైజేషన్ లో భాగంగా మొత్తం 1158 దరఖాస్తులు వచ్చి ఉన్నాయి అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ శాఖ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విచారణలు జరుపుచున్నారు విచారణ సమయంలో దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి తమ వద్దనున్న ఆధారాలను చూపవలసిందిగా కోరనైనది మరియు రెగ్యులరైజ్ చేసుకోవాల్సిందిగా కోరనైనది ఇట్టి కార్యక్రమాన్ని ఈరోజు శ్రీమతి శిరీష జిల్లా ఉప కార్యనిర్వహణాధికారి మరియు మండల ప్రత్యేక అధికారి మునగాల ఆకుపాముల గ్రామాలలో పరిశీలన జరిపినారు ఇట్టి కార్యక్రమంలో వలిగొండ ఆంజనేయులు తహసిల్దారు కుంటల రమేష్ దీన్ దయాల్ ఇరిగేషన్ ఏఈ వినయ్ డిప్యూటీ తాసిల్దారు సత్యనారాయణ రెవిన్ ఇన్స్పెక్టర్లు రామారావు మరియు పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖరు నాగరాజు వెంకటేశ్వర్లు కవిత పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో దెబ్బతిన్న తారు రోడ్డును పరిశీలన

- అనంతరం గుమ్లాపూర్ దగ్గర మోతె కాలువల పనులను పరిశీలన
- వెంటనే రోడ్డు మరమ్మత్తులు చెపిస్తామన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్): కరీంనగర్ లక్షెట్టిపేట ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి దగ్గర రోడ్డును పరిశీలించి మండల పరిధిలోని రుక్మాపూర్ నుండి ఆర్నకొండ వరకు దెబ్బతిన్న తారు రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారికి ఫోన్లో మాట్లాడగా ఆమె సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల గుమ్లాపూర్ దగ్గర ప్రారంభించిన మోతె కాలువల పనులను పరిశీలించి గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ కోర్టులో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి హుజురాబాద్: శుక్రవారం హుజురాబాద్ కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జీ కె. వెంకటేష్, మున్సిఫ్ మేజిస్ట్రేట్ జి.స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా న్యాయవాదులు, కోర్టు మహిళా ఉద్యోగులురంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి జూనియర్ సివిల్ జడ్జీ కోర్టుకు, రెండవ బహుమతి రెండవ అదనపు మేజిస్రేట్ కోర్టు, మూడవ బహుమతి మొదటి అదనపు మేజిస్ట్రేట్ కోర్టు ,కన్సోలేషన్ బహుమతులు బార్ అసోసియేషన్ , సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులు దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, బత్తుల తిరుపతి, బండి రమేష్, ఎజిపి గుర్రం శ్రీనివాస్, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి, బండి కళాధర్, లక్షణమూర్తి, శ్రీధర్ బాబు,ముస్తఫా,సాంబమూర్తి,యం సదయ్య, నూతల శ్రీనివాస్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ రమణారెడ్డి.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పూజలు..



చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ఎక్స్ రోడ్ వద్ద దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోఈసంవత్సరం రెండవసారి విజయవంతంగా దుర్గామాతని ప్రతిష్టించినట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి దేవీ (శైలపుత్రి) అవతారంలో పూజలు అందుకున్నట్లు చెప్పారు. సుందరగిరి ఎక్స్ రోడ్ లో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాన్ని జంగ భూపాల్ రెడ్డి దంపతులు అందజేసినట్లు చెప్పారు.మొదటి రోజు సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి కుటుంబ సభ్యులు పూజలో పాల్గొన్నారు.దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు సుంకరి శ్రీనివాస్, కక్కెర్ల పవన్, జంగ శ్రీనివాస్ రెడ్డి, మోలుగురి శ్రవణ్,రమేష్, జంగ భూపాల్ రెడ్డి, కుంట గోపాల్, బొల్లబత్తిని మహేష్, బద్దం మల్లారెడ్డి, మౌటం రాజు,వీరాస్వామి, కక్కెర్ల వెంకటేశ్వర్లు, కక్కెర్ల తిరుపతి, గోగూరి శ్రీనివాస్ రెడ్డి,ఆవుల సతీష్,బట్టు సమ్మయ్య, తులైలా సుధాకర్, రామోజు కృష్ణమాచారీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జన్నారం మండల మాదిగ సంఘం నాయకుల ఎన్నిక వాయిదా మాదిగ నాయకులు అధిక సంఖ్యలో రావాలని మనవి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4 ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల మాదిగ సంఘ సభ్యులకు నమస్కారం.

శుక్రవారం రోజున మనం అనుకున్న మనం మాదిగ సంఘం మండల అధ్యక్షుడు ఎన్నిక కొన్ని అణగారిన కారణాలవల్ల వాయిదా వేయడం జరిగినది.

కొందరు సంఘ సభ్యులు మరియు సంఘ పెద్దలు అందుబాటులో లేనందున ఈరోజు సమావేశం వాయిదా వేయడం అయినది.ఇదే మన అధ్యక్ష మండల అధ్యక్ష పదవి ఇదే నెల ఆరు తారీకు ఆదివారం రోజున తిరిగి మళ్లీ మాదిగ మండల సంఘ అధ్యక్షుడు పదవి ఎన్నిక నిర్ణయించడం అయినది.దయచేసి అందుబాటులో ఉన్న సంఘ సభ్యులు మరియు ప్రతి గ్రామ అధ్యక్షులు గ్రామ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు స్థలం ఎస్ కె గార్డెన్ లో హాజరై ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయవలసింది వేడుకుంటున్నాము.

## బతుకమ్మ ఆడియో సిడిని రిలీజ్ చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్




తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి సారథ్యంలో రూపొందించిన బతుకమ్మ ప్రత్యేక గీతాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో బతుకమ్మ ఆడియో సిడిని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ పాటను రూపొందించిన ఝాన్సీ రెడ్డిని అమే బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, నాయకులు సుంకరి జనార్ధన్,దాసరి శ్రీను, బొంకూరి నాగయ్య, మూరగుండ్ల వీరయ్య, కలకోట్ల మల్లేష్, వివిధ గ్రామాలనుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ నుంచి బడి పంతులమ్మ పట్టుదలతో మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాదించన నూకమల్ల ఇందిర

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 4 ఎంపీటీసీ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇద్దరు పిల్లలతో ఇంట్లో పని అయినా పట్టుదలతో ప్రయత్నించి చివరకు విజయం సాధించనుంది. ఒకేసారి మూడు ప్రభుత్వ కొలవులను సాధించి జిల్లాకు చెందిన యువతి అబ్బురపరిచాడు. జిల్లాలోని మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన జెట్టి ఇందిర గతంలోఎంపీటీసీగా గెలిచి గ్రామానికి సేవలందించింది. గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ, ఇంట్లో ఇద్దరు చిన్న పిల్లలను చూసుకుంటూ మరోపక్క తన లక్ష్యాన్ని సాధించాలని పట్టుదలతో మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాదించనుంది. గత కొద్ది రోజుల క్రితమే ఆమె గురుగుల టీజీటీ అనంతగిరి మండలం పాఠశాలకు ఎంపికై విధులు నిరహిస్తున్నారు. ఇటీవల వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ లో ఎంపికకు సిద్ధంగా ఉన్నారు, మరోపక్క డీఎస్సీ లో ఎస్జీటీ లో ను అవకాశం దక్కనుంది. అంతేకాకుండా తదుపరి గ్రూప్ 1 కూడా సాధించి సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఇందిర తెలిపారు.





కాగా మూడు ఉద్యోగాలు సాధించినందుకు గ్రామస్తులు ఆమెను అభినందించారు.

తనవిజయం వెనక తన భర్త నూకమల్ల రామకృష్ణ కృషి ఎంతోఉందని తను అలా ప్రోత్సహించడం వల్లే తాను విజయం సాధించినట్లు తెలిపారు. తన భర్త ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కోరికను ఆమె నెరవేర్చడం పట్ల ఆనందం వ్యక్తపరుస్తున్నారు. మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉన్నత కొలువులు సాధించాలని పలువురు కోరుకున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram